క్లుప్తంగా

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



జనగామ: ఇంటర్ స్టేట్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్–2025 పోటీల్లో జనగామ విద్యార్థులు ప్రతిభ చూపి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారని న్యూస్టార్ చైనీస్ కుంగ్ ఫూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ల దేవేందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాజీపేటలో నిర్వహించిన కరాటే పోటీల్లో 14 సంవత్సరాల విభాగంలో దైవిక్, గౌతమ్‌లు గోల్డ్ మెడల్స్, 12 సంవత్సరాల విభాగంలో శ్రీనివాస్ గోల్డ్, సంకీర్తన సిల్వర్ మెడల్ సాధించినట్లునట్లు చెప్పారు. వీరిని మాస్టర్‌లు ఎండీ.సలీంపాషా, అన్వర్, రామ్మోహన్, సారయ్య, మైఫూజ్, రవీందర్ అభినందించారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్‌కు కోర్టును తీసుకురావడంలో విశేషంగా కృషి చేసిన ఘన్‌పూర్ బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్‌ను నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు మారపాక రవి, గుర్రం యాదగిరి, నాయకులు మంద కుమార్, బొడ్డు దయాకర్, సింగపురం జగన్, కొయ్యడ మల్లేష్, గుర్రపు బాబురావు, రాగళ్ల ఉపేందర్, పైస రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన



కొడకండ్ల: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ కోల చంద్రమోహన్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని గదులను పరిసరాలను ఏర్పాట్లను తహసీల్దార్ పరిశీలించారు. ప్రథమ సంవత్సరం 333, ద్వితీయ సంవత్సరం 278 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని ఆయన సూచించారు.

చేయూత



బచ్చన్నపేట: కట్కూర్ గ్రామానికి చెందిన దోకి అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, సోమవారం గ్రామస్తులు, తోటి స్నేహితులు చికిత్స నిమిత్తం రూ.53,340 జమచేసి అనిల్ తండ్రి చంద్రయ్యకు అందజేసి చేయూతనందించారు. గ్రామస్తులు మూసిని రాజుగౌడ్, చింతల రవి, దోకి రాజు, గాగిళ్లాపురం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకుడు

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాపోలు రామ్మూర్తి సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో టికెట్లు కేటాయించిన వారికి అండగా నిలబడాలని పీసీసీ అధ్యక్షుడు అన్నట్లు తెలిపారు.

అన్నదానం



జనగామ: జిల్లా కేంద్రం రైల్వేస్టేషన్ ఆవరణలో టీడీపీ నాయకుడు రామిని హరీశ్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని అంబేడ్కర్ సేవా సమితి అధ్యక్షుడు, మిత్రుడు మల్లిగారి రాజు సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్, గుగులోతే కనకరాజు, తేజా వత్ గణేష్, ధర్మపురి శ్రీనివాస్, కిషన్, ఎండీ మాజీద్, ఎండీ.సలీం, అంజద్ పాషా పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- పట్టించుకోని అధికారులు

తరిగొప్పుల: మండలానికి ఇసుక అక్రమ తరలింపు జోరుగా కొనసాగుతోంది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓ వైపు పలు మండలాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతున్నప్పటికీ మండలానికి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా కన్నెత్తి చూసే వారే కరువయ్యారు. మండల పరిధిలో ఇసుక వనరులు లేకపోవడంతో పొరుగు మండలం చిల్పూర్‌లోని లింగంపల్లి గ్రామశివారులోని వాగుల నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేపడుతున్నారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో దందాను కొనసాగిస్తున్నారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా ఇష్టారాజ్యంగ ఇసుక అక్రమ రవాణా చేపట్టడం శోచనీయమని, మండలకేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్ ముందు నుంచే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండటం గమనార్హం.



రాత్రివేళ ట్రాక్టర్‌లో అక్రమంగా తీసుకెళ్తున్న ఇసుక

కఠిన చర్యలు తప్పవు



ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే సహించేది లేదు. మండల పరిధిలో ఇసుక వనరులు లేవు. పొరుగు మండలాల నుంచి ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– గుగులోత్ శ్రీదేవి, ఎస్సై

అండర్‌పాస్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ: జనగామ పట్టణం వీవర్స్‌కాలనీ ప్రాంతంలో చివరి దశకు చేరుకున్న రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం పనులను పరిశీలించిన ఆయన.. పలు సూచనలు చేశారు. ఆయన వెంట ముస్త్యాల దయాకర్, గుర్రం నాగరాజు తదితరులు ఉన్నారు. అనంతరం పట్టణంలోని 12వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు కుందారపు పార్వతమ్మ (70) ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



అండర్ పాస్ వే పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు



బోనాలతో గుడికి వెళ్తున్న గౌడ కులస్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: పాంనూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంఠమహేశ్వరస్వామి–సురమాంబదేవి కల్యాణ మహోత్సవ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం కాటమయ్య బోనాలను ఘనంగా చేపట్టారు. గౌడ కులస్తులు, శివసత్తులు, మహిళలు బోనాలతో సామూహికంగా కాటమయ్య గుడికి తరలివెళ్లారు. గ్రామ మాజీ సర్పంచ్ కోతి రేణుక రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి బాబు, బుచ్చయ్య, రమేష్, రాజు, రమేష్, ఎల్లయ్య, సంపత్, కుమారస్వామి, శ్రీధర్, వంగ శ్రీను పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి పనులు చేపట్టాలి

- అదనపు డీఆర్డీఓ చంద్రశేఖర్

జఫర్‌గఢ్: గ్రామాల్లో కూలీల ద్వారా చేపట్టే ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు డీఆర్డీఓ చంద్రశేఖర్ అన్నారు. ఉపాధి హామీ 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాయంలో 21 గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవిలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఉదయాన్నే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వహిచిన సోషల్ ఆడిట్‌లో వెల్లడైన తప్పిదాలకు ఉపాధి హామీ సిబ్బంది ద్వారా రూ. 2,67,839ల రికవరీకి అదనపు డీఆర్డీఓ ఆదేశించారు. ఎంపీడీఓ సుమన్, ఏపీఓ రాజకరుణ, సోషల్ ఆడిట్ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు డీఆర్డీఓ చంద్రశేఖర్

‘కడియం సహకారంతోనే గోదావరి జలాలు’



లింగాలఘణపురం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతోనే గోదావరి జలాలు చెరువులు, కుంటల్లోనికి చేరుతున్నాయని మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాగారం నల్లకుంటలోనికి గోదావరి జలాలు చేరడంతో రైతులతో కలిసి కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన కమిటీ చైర్మన్ మూర్తి, మార్కెట్ డైరెక్టర్ మోహన్, నాయకులు గణపతి, శ్రీనివాసురెడ్డి, ఆంజనేయులు, రాజు ఉన్నారు.

మండలానికి చేరిన గోదావరి జలాలు



పాలకుర్తి టౌన్: స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి పాలకుర్తి మండలానికి వదర కాల్వ ద్వారా సోమవారం సాయంత్రం దేవాదుల నుంచి గోదావరి జలాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఈరవెన్ను గ్రామం గోదావరి జాలాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఫోన్‌లో అధికారులతో మాట్లాడుడి నీటి విడుదలకు కృషి చేశారని తెలిపారు. నాయకులు కమ్మగాని నాగన్న, బిర్రు సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- డీసీపీ రాజామహేంద్రనాయక్

పాలకుర్తి టౌన్: విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని డీసీపీ రాజామహేంద్రనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డీసీపీ భోజనం చేశారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయం వద్దని, ఇష్టంతో చదవి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షలకు సంబంధించిన భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపకు పలు సూచనలు చేశారు. సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీసీపీ

పంటలకు సాగునీరు అందించాలి

- ఎండిన పంట పొలాలను సర్వే చేయించాలి
- సీపీఎం నాయకుల డిమాండ్

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/దేవరుప్పుల: రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా సరిపడా సాగునీరు అందించాలని, అలాగే ఎండిపోయిన పొలాల సర్వేను చేపట్టి నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్నకు, జఫర్‌గఢ్, దేవరుప్పుల తహసీల్దార్లు అనిల్ బాబు, మహిపాల్‌రెడ్డి, వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్యకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, మునిగెల రమేష్, కొడెపాక యాకయ్య, కుర్ర ఉప్పలయ్య, గుండెబోయిన రాజులు, కాట సుధాకర్, ఇంటి వెంకటరెడ్డి, కాసర్ల మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్డీఓ వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని నిరసన



రోడ్డుపై పారుతున్న మురుగునీటిని చూపిస్తున్న కాలనీవాసులు

స్టేషన్‌ఘన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్ 8వ వార్డులో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని, ఎన్నిసార్లు చెప్పినా మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు సోమవారం కాలనీలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సయ్యద్ రబ్బానీ, ఎదునూరి రవీందర్, బొల్లెపల్లి శ్రీనివాస్, పొన్న శ్రీను తదితరులు మాట్లాడారు. 8వ వార్డులో డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, మురుగునీరు ఇళ్ల ఎదుట నిలిచి దుర్వాసన వ్యాప్తిస్తోందన్నారు. కాలనీకి చెత్తబండి రాకపోవడంతో చెత్త పేరుకుపోయి ఉందని, డ్రెయినేజీ నీరు, చెత్త కుప్పలపై పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, దుర్వాసన భరించలేకుండా ఉందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, మున్సిపల్ కమిషనర్ ఒక్కసారి వార్డును సందర్శించి సమస్యల్ని ప్రత్యక్షంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

పార్టీ శ్రేణులను ఆదుకుంటాం..

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రంబోజీగూడెం పరిధి రాజీవ్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ ముత్తయ్య మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళం

బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. కాగా, సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అరవింద్‌రెడ్డి దంపతులు విగ్రహ ఏర్పాటుకు రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

డీజే సౌండ్స్ పెడితే జైలుకే

పాలకుర్తి టౌన్: ఇంటర్మీడియట్, పదో తరగతి ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపుల్లో, ఇతర వేడుకల్లో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని స్థానిక సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగిస్తే డీజేసౌండ్స్ నడిపే ఆపరేటర్లపై, డీజేల యజమానులపై వేడుకలు కోసం వాటినిని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి జైలుకి పంపిస్తామని హెచ్చరించారు.

కిరాణా షాపులో మద్యం స్వాధీనం

రఘునాథపల్లి: కుర్చపల్లి గ్రామంలో సోమవారం దేవసాని శ్రీహరి కిరాణా షాపు ఎదుట న్యూసెన్స్ జరుగుతున్నట్లు సమాచారం రాగా అక్కడికి వెళ్లగా మద్యం తాగిన వారు గొడవపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని ఎస్సై నరేశ్ తెలిపారు. దీంతో కిరాణా షాపులో తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు గుర్తించడమే కాకుండా రూ. 20 వేల విలువైన మద్యంను స్వాధీనం చేసుకుని అతనిపై కేసునమోదు చేసినట్లు చెప్పారు.

పదో తరగతి ప్రీఫైనల్ షెడ్యూల్ మార్చాలి

జనగామ రూరల్: ఎండల దృష్ట్యా పదో తరగతి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌ను మార్చాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ కోరారు. ఈ మేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓ వినతి పత్రం అందజేశారు. మహేందర్, ఉమర్,సాయి, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉత్సవాలు పూర్తయ్యే వరకు సహకరించాలి’

చిల్పూరు: ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు ధర్మకర్తలు సహకరించాలని చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద సోమవారం ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ అర్చకులు రంగాచార్యులు, ధర్మకర్తలతో కలిసి ఆయన పరిశీలించారు. ధర్మకర్తలు చల్ల వెంకటరమణాదేవి, గనగోని రమేశ్, వేముల వెంకటేశ్వర్లు, పులికాశి రాజయ్య, మోతె మహేష్ పాల్గొన్నారు.

12న బహిరంగ వేలం

పాలకుర్తి టౌన్: వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో 2025–26 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు, లడ్డూ, పులిహోర విక్రయించేందుకు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు లైసెన్స్ కోసం ఈనెల 12న బుధవారం ఉదయం 11:30 గంటలకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు ఈనెల 11న సాయంత్రం 5 గంటలలోపు వల్మిడి దేవస్థాన కార్యాలయంలో రూ. 1,000 చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు.

క్రీడలతో ఖండాంతర ఖ్యాతి



నర్మెట: క్రీడలతో దేహదారుఢ్యం, మానసికోల్లాసంతోపాటు ఖండాంతర ఖ్యాతి లభిస్తుందని జనగామ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెరుమాల్ల యాదగిరిరెడ్డి అన్నారు. మచ్చుపహాడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆయన క్రీడాసామగ్రిని అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాలలో రాణించాలని విద్యతో విశ్వాన్ని గెలువగలమని తెలిపారు. రాజిరెడ్డి, హెచ్‌ఎం కె.గోపాల్ రెడ్డి, లైన్స్‌క్లబ్ డైరెక్టర్ రేపూరి రమణారెడ్డి, పట్ల రవీందర్‌రెడ్డి, రెస్యూమ్ సభాష్, ఫాస్ట్ రవినాయక్, పెద్ది రాజిరెడ్డి, ఉపాధ్యాయులు గోపగోని విజయ్‌కుమార్, నారాయణరెడ్డి పాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

దేవరుప్పుల: ధనిక, పేద తారతమ్యం లేకుండా విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని రేషన్‌డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుగ్గింపుడి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం కడవెండి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుగ్గింపుడి నిర్మల, శౌరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాయూనిఫామ్‌లు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి: మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో 2004–05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాల ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. హెచ్‌ఎం పుస్కూర్ రమేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

జఫర్‌గఢ్: టీబీతండా శివారులోని మా ఇల్లు అనాథ ఆశ్రమంలో ఇంటర్, టెన్త్ విద్యార్థులకు అవోపా మండల శాఖ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా మండల శాఖ అధ్యక్షుడు ఎ.సురేశ్, ఉపాధ్యక్షుడు బెలిదె పూర్ణచందర్, ఆశ్రమ నిర్వాహకులు గాదె ఇన్నయ్య పుష్ప దంపతులు,దొడ్డ రాజ్‌కుమార్, సోమన్న, శ్రవణ్‌కుమార్, సంతోష్, సుధీర్, హరిశంకర్, పట్వారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దపహాడ్, మరిగడిలో..

జనగామ రూరల్: పెద్దపహాడ్, మరిగడి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో విద్యుత్‌శాఖ డీఈఈ అమృత సహకారంతో సోమవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మూడే రవినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీహరి, రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మగడ్డ తండాలో విషాదం

పాలకుర్తి టౌన్: హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న నునావత్ సంధ్య అనుమానాస్పద స్థితిలో సోమవారం మృతి చెందడంతో మండలంలోని అయ్యంగారిపల్లి శివారులోని ఎల్లమ్మగడ్డ తండాలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నునావత్ బుజ్జి, చలపతిల కూతూరు సంధ్య హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తూ సికింద్రాబాద్ పార్శిగుట్ట ఏరియాలో అద్దె ఇంట్లో ఉంటోంది. సోమవారం తెల్లవారు జామున అద్దె ఇంట్లో సంధ్య అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. దీంతో ఎల్లమ్మగడ్డ తండాలో విషాదం చోటు చేసుకుంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని జనగామ–సూర్యాపేట రోడ్డులో ఆర్టీసీ కాలనీ సమీపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని నేలపోగుల కేమిడి నరేశ్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. నరేశ్ నేలపోగుల నుంచి జనగామకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ కాలనీ సమీపంలో బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతన్ని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కాపర్ వైరు చోరీ



బచ్చన్నపేట: ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరు చోరీకి దుండగులు పాల్పడ్డారు. ఈ ఘటన మండలంలోని చిన్న రామన్‌చర్లలో ఆదివారం రాత్రి జరిగింది. సోమవారం బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా రాత్రి వేళ ఇంటికి వచ్చి ఉదయం పొలానికి నీరు పెట్టేందుకు రైతు మోటార్ వద్దకు వెళ్లగా అవి పనిచేయలేదు. వెంటనే 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా ధ్వంసం చేసి కాపర్ వైరు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. వేసవి కాలం కావడంతో అధికారులు త్వరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇప్పించాలని అన్నదాతలు కోరుతున్నారు. కాగా, శనివారం ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆదివారం మరో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీకి గురవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



చిల్పూరు: సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు



పాలకుర్తి: ఈరవెన్నులో స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో..



బచ్చన్నపేట: పడమటి కేశ్వాపూర్‌లో..

చిల్పూరు/పాలకుర్తి/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్: చిల్పూరు, పాలకుర్తి, బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లోని లింగంపల్లి, వావిళాల, ఈరవెన్ను, పడమటికేశ్వాపూర్, శివునిపల్లి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమానికి ఎంఈఓలు దాసరి గోవర్ధన్, పోతుగంటి నర్సయ్య, హెచ్‌ఎంలు టి.నరేందర్, రేణు రాథోడ్, గుడిమల్ల సంపత్‌కుమార్, సముద్రాల శ్రీదేవి, జాటోత్ విజయ, కె.రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.